శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 06 మే 2024





# కూటమి ప్రభుత్వం పెద్దన్నలా పని చేస్తుంది



* అన్ని కులాలను, మతాలను, వర్గాలను కలుపుకొని వెళ్తాం
* హెలీప్యాడ్లు తవ్వేసే ఉగ్రవాద వైసీపీని ఇంటికి పంపాలి
* బయటికి క్లాస్ వార్ అనే జగన్, చేసేదంతా గుత్తాధిపత్యమే
* జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు జీవో ఎందుకు తెచ్చారు?
* చెల్లికే ఆస్తులివ్వని వాడు మనకేం న్యాయం చేస్తాడు
* పోలవరం గురించి అడిగితే డ్యాన్సులు చేసే మంత్రి మనకు వద్దు
* పొన్నూరు వారాహి విజయభేరి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: కూటమి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు మొత్తం రద్దవుతాయని జగన్ విష ప్రచారం మొదలుపెట్టాడు. సంక్షేమ పథకాలు ఏవీ జగన్ తాత సొత్తు కాదు. ప్రజల నుంచి తీసుకున్న పన్నుల ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడు తప్ప జగన్ ఇంట్లో సొమ్ము ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వంలో మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తాం. కూటమి మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలయ్యే బాధ్యత తీసుకుంటాం' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. వృద్ధులకు ఇచ్చే పింఛను తనే తీసుకువచ్చినట్టు జగన్ చెబుతున్నాడు... దళిత ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు తన హయాంలో తల్లి చెప్పిన చిన్న మాటను ఆలోచనగా తీసుకుని వృద్ధులకు పింఛన్ పథకం తీసుకువచ్చారు. దీన్ని జగన్ చెప్పడు. మొత్తం అన్నీ నేనే తీసుకువచ్చాను. సంక్షేమ పథకాలు అన్నీ తనే పంచుతున్నానని చెప్పుకుంటాడ'న్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ వర్గానికి అన్యాయం జరగదనీ, కులాలు, మతాలు దాటి అందరినీ సమంగా చూసే పాలన ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఒక పెద్దన్న బాధ్యత తసుకుంటుందని స్పష్టం చేశారు. ఆదివారం పొన్నూరులో జరిగిన వారాహి విజయభేరీ సభలో ప్రసంగించారు. పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర, గుంటూరు లోక్ సభ అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "జగన్ నేను నాన్ లోకల్ అని చెబుతున్నాడు. మా నాన్న ఒక ప్రభుత్వ ఉద్యోగి కావడం వల్ల మా కుటుంబం పలు ప్రాంతాల్లో ఉండాల్సి వచ్చింది. నేను పుట్టింది బాపట్లలో, పెరిగింది పల్నాడు, నెల్లూరుల్లో. నేను గుంటూరు కారం లాంటి వాడిని. అది జగన్ గుర్తు పెట్టుకోవాలి.

### * హెలీప్యాడ్ తవ్వేయడం ఉగ్రవాద చర్య

నేను వస్తున్నానని తెలియగానే వైసీపీ నాయకులు రాత్రికి రాత్రి నా హెలీకాప్టర్ దిగే హెలీప్యాడ్ తవ్వేశారు. దాన్ని ఎవరూ చూసుకోకుండా ఉంటే జరిగే నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు. హెలీప్యాడ్ తవ్వేయడం అనేది ఉగ్రవాద చర్య కిందకు వస్తుంది. దీనిపై కూటమి ప్రభుత్వం రాగానే కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటాం. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయి. సహజ వనరులపై వైసీపీ నాయకులు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. ఇసుక, మద్యం, ఎర్రమట్టి ఆఖరికి డెయిరీల్లో కూడా వీరిదే గుత్తాధిపత్యం ఉండాలి. ప్రజా సభల్లో క్లాస్ వార్ అని చెప్పే జగన్ చేసేవన్నీ గుత్తాధిపత్యం పనులే. తప్పు జరిగితే కచ్చితంగా ప్రజలే తిరగబడాలి. సహజ వనరులు ఏ ఒక్కరివీ కాదు. అవి జాతి సంపద.

### * పోలవరం గురించి అడిగితే డ్యాన్సులు వేసే మంత్రి

జలవనరులు శాఖ మంత్రికి ప్రాజెక్టుల మీద పూర్తి అవగాహన ఉండాలి. మన నోటి పారుదల శాఖ మంత్రికి మాత్రం ప్రాజెక్టుల గురించి తెలియదు. డ్యాముల గురించి అర్థం కాదు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తావంటే నాకేం తెలుసు అని సమాధానం ఇస్తారు. సినిమా పాటలకు డాన్సులు వేస్తారు. పోలవరం ధ్వంసం గురించి ప్రశ్నిస్తే అది నా పరిధిలో లేదంటాడు. 1.60 లక్షల మంది పోలవరం నిర్వాసితుల గురించి ఒక్కసారి కూడా మాట్లాడని వ్యక్తి మన జలవనరుల శాఖ మంత్రి. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి, ఎవరైనా వస్తే హెలీ ప్యాడ్లు తవ్వించడానికి వీరికి మంత్రి పదవులు ఇవ్వలేదు. మంత్రి పదవి అనేది ఒక బాధ్యత. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి. అంబటి రాంబాబు అల్లుడే ఆయనకు ఓటు వేయొద్దని చెబుతున్నాడంటే ఇంట్లోని వారు వీరి ప్రవర్తనతో ఎంత విసిగిపోయారో అర్థం చేసుకోవాలి. వైసీపీ నాయకులు పూర్తి స్థాయిలో కులాలను తిట్టడానికి మాత్రమే వాడుకుంటున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దాడులు, హత్యలు, అసభ్యంగా మహిళలను దూషించడాలు వంటివి తీసుకువచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుంది.

### * ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేస్తామంటున్న జగన్ జీవో ఎందుకు తెచ్చారు?

వైసీపీ ప్రభుత్వం గత నెలలో జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అమలుపై జీవో తీసుకువచ్చింది. పైలెట్ ప్రాజెక్టును ప్రకటించింది. ఇప్పుడు జనంలో ఈ చట్టం గురించి అవగాహన వస్తుండడంతో సజ్జల రామకృష్ణారెడ్డి ఈ దుర్మార్గ చట్టాన్ని రద్దు చేస్తామని చెబుతున్నారు. అసలు రద్దు చేసే చట్టానికి జీవో తీసుకువచ్చి ఎందుకు అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల వేళ ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, తిరుగుబాటు చూసి చట్టాలను రద్దు చేస్తామని చెబుతున్నారు. కేంద్రం ముసాయిదా పంపితే దానికి జగన్ కు అనుకూలమైన నిబంధనలు విధించి ప్రజల ఆస్తులు దోచుకోవడానికి ఈ చట్టం ముసుగులో పన్నాగం పన్నారు. ఈ చట్టం వస్తే ఎవరి వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉండవు. మొత్తం జగన్ చేతిలోనే ఉంటాయి. మన ఆస్తులు ఎవరైనా అక్రమిస్తే కోర్టులకు వెళ్లడానికి లేదు. జగన్ మనుషులే పంచాయితీలు చేస్తారు. మన ఆస్తులన్నీ గాలిలో దీపాల్లా ఆరిపోతాయి.

### * విద్యా, వైద్యం, ఉపాధి, సాగు, తాగునీరు, శాంతిభద్రతలకు ప్రాధాన్యం

సగటు మనిషికి అవసరం అయ్యే వాటిని కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్య అంశాలుగా తీసుకుంటాం. విద్య, వైద్యం, సాగు, తాగునీరు, శాంతిభద్రతలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇస్తాం. దాడులు, దోపిడీలు, గోతులు అడిగితే బూతులు తిట్టే ఈ వైసీపీని ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తాం. కులాలకు అతీతంగా రాజకీయం చేస్తాం. కులాన్ని వాడుకుని ఎదిగే వ్యక్తిని నేను కాదు. వైసీపీ పాలనలో రెక్కలు వంగి మగ్గం నేస్తున్న చేనేత కార్మికులు జీఎస్టీ కట్టాలిగాని రూ. 41 వేల కోట్లు మద్యంలో దోచుకున్న వారు మాత్రం జీఎస్టీ కట్టరు. సమాజం అంతా గౌరవించే గురువులను మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేసిన ప్రభుత్వం ఇది. రోడ్డు సెస్ పేరిట పెట్రోల్ ధరలు పెంచి దోచుకున్న ప్రభుత్వం ఇది. రేషన్ బియ్యం మాఫియాని పెంచి పోషించిన పాలన ఇది.

### * విషాన్ని మద్యం రూపంలో అమ్మిన ప్రభుత్వం

గత ప్రభుత్వ హయాంలో రూ. 60 ఉన్న క్వార్టర్ మద్యం బాటిల్ వైసీపీ ప్రభుత్వంలో రూ. 200 అయ్యింది. అంటే రూ. 140 జగన్ గ్యాంగ్ జేబులోకి వెళ్లిపోతున్నాయి. అత్యంత హానికరమైన మద్యాన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మి ప్రత్యక్షంగా ప్రజల మరణాలకు కారణం అవుతున్న ప్రభుత్వం ఇది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం మరణాలతో ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి. మనుషులు కళ్ల ముందే చనిపోతున్నారు. కిడ్నీ, క్లోమ గ్రంధి, లివర్, కంటి సమస్యలతో మద్యం మనుషుల ప్రాణాలు తోడేస్తుంది. ఐదుసార్లు శుద్ధి చేయాల్సిన మద్యాన్ని వైసీపీ ప్రభుత్వం ధనార్జనకు అలవాటు పడి కేవలం రెండుసార్లు శుద్ధి చేసి ప్రజలకు అందిస్తోంది. మూడు వేల బాటిళ్లు తయారు కావాల్సిన చోట 8 వేల బాటిళ్లు తయారు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు 70 శాతం తమ ప్రాంతంలో వద్దు అంటే మద్యం దుకాణాలు ఎత్తి వేస్తాం. నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తాం. కల్తీ మందు వ్యాపారులపై రౌడీ షీట్లు తెరుస్తాం.

### * ఎర్రమట్టిలో రూ. 2 వేల కోట్లు దోచేశారు

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు సీనియర్ నాయకులు. అలాంటి వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు జగన్ తో జతకట్టాక ఈ ప్రాంతంలో రూ. 2 వేల కోట్లు ఎర్రమట్టిలోనే సంపాదించారంటే ఎంత అవనీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు. జగన్ అనే చెత్త బుట్టలోకి వెళ్తే మంచి కూడా చెడుగా మారుతుంది. పొన్నూరుకు సంబంధించి కాలువల పూడిక తీత, సాగునీటి పారుదల సరిగా అమలయ్యే బాధ్యత తీసుకుంటాం. ఈ ప్రాంతంలో రేషన్ బియ్యం వ్యాపారాన్ని నిలదీసిన దళిత యువకుడిని అన్యాయంగా హత్య చేశారు. రేషన్ బియ్యం మాఫియా ఈ ప్రాంతంలో నిరాటంకంగా సాగుతోంది. దానిపై ఉక్కుపాదం మోపాలి. రైతుల వద్దనే రూ. 20 కోట్లు కమిషన్ తీసుకున్న వైసీపీ నాయకుల్ని వదిలిపెట్టం. కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణ సమాజాన్ని తగిన విధంగా గౌరవించుకుంటాం. మైనారిటీలకు అండగా నిలుస్తాం. బీజేపీ కూటమిలో ఉందని మైనారిటీలు అపోహపడాల్సిన అవసరం లేదు. హజ్ యాత్రకు ముస్లింలు ఎక్కువ మొత్తం వెళ్లేలా చొరవ తీసుకుని సౌదీ యువరాజుతో మాట్లాడి ఒప్పించిన గొప్పనాయకుడు శ్రీ మోదీ గారు. ముస్లింలకు పూర్తి స్థాయి భద్రతను బీజేపీ కల్పించింది. ఏ ఒక్క పథకాన్ని ఆపలేదు. కూటమి ప్రభుత్వంలో కూడా ముస్లిం మైనారిటీలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. కులాలు, మతాలు చూడకుండా పాలన చేస్తాం. యువతకు నైపుణ్యం కల్పించి వారికి ఇష్టమైన పని కల్పిస్తాం. ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేసి రూ. 1200 కోట్లు బకాయిలు పెట్టిన వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తాం. జ్యూలియస్ రెబెరో పోలీస్ సంస్కరణలు అమలు చేసి రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తాం. కూటమి ప్రభుత్వం విజయం ఇప్పటికే ఖాయం అయ్యింది. మెజారిటీ ఎంత ఇస్తారన్నది ప్రజల చేతులో ఉంది. ఈ ప్రాంతం కోసం ఎంతో కష్టపడే శ్రీ దూళిపాళ్ల నరేంద్ర గారిని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి. అలాగే కూటమి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారిని గెలిపించాలి" అన్నారు.



### * వైసీపీని క్లీన్ బౌల్డ్ చేద్దాం.. రాష్ట్రాన్ని కాపాడుదాం : శ్రీ అంబటి రాయుడు

టీమిండియా క్రికెటర్, జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ శ్రీ అంబటి రాయుడు మాట్లాడుతూ

కొనసాగింపు 2వ పేజీలో...

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




సోమవారం, 06 మే 2024



"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన ప్రాంతం బాగుపడుతుంది. పొన్నూరు బిడ్డగా చెబుతున్నా వైసీపీ తప్పుడు ప్రచారాలు ఎవరూ వినవద్దు. యువతకు మంచి చేయడానికి వారు సిద్ధంగా లేరు. వైసీపీకి తెలిసింది బానిసత్వం ఒక్కటే. ప్రజలంతా పేదరికంలో, అభివృద్ధి లేకుండా బతకడమే వైసీపీ బలం. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటు వేస్తే శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఓటు వేసినట్టే. కూటమి గెలుపు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావడానికి తొలి మెట్టు. ఎవరికీ ఏదీ తేలిగ్గా రాదు. మనకి ఇప్పుడు సమయం వచ్చింది. కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం నిలబడండి. కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధిలో వెనుకబడేలా చేసిన వైసీపీని క్లీన్ బౌల్డ్ చేసే అవకాశం మనకి దక్కింది. కూటమికి మద్దతు ఇచ్చి రాష్ట్రాన్ని కాపాడండి" అన్నారు. కూటమి బలపర్చిన గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "వైసీపీకి ఒక్క ఛాన్స్ ఇస్తే రాజధాని లేదు. పోలవరం లేదు. ఒక్క ఇండస్ట్రీ లేదు. ఉద్యోగం లేదు. ఉన్న ఉద్యోగానికి జీతం లేదు. ప్రజల ఆస్తికి భద్రత లేదు. బతుక్కి భరోసా లేకుండా ప్రజల జీవితాలు చిన్నాభిన్నం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ అభ్యర్థులు కులం పేరు చెబుతున్నారు. గుణంలేని పాలకులు కులం గొడుగు పడతారు. ప్రజలు అభివృద్ధి కావాలో అరాచకం కావాలో తేల్చుకోవాలి" అన్నారు.

* విధ్వంస పాలనను అంతం చేసేందుకు కదిలిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్: ధూళిపాళ్ల నరేంద్ర


పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ "రాష్ట్రంలో అరాచకాన్ని ఆపేందుకు, దోపిడీ, విధ్వంస పాలనను అణచివేయడానికి ముందుకు వచ్చిన నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. వైసీపీ అరాచకం పరాకాష్టకు చేరి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేస్తే.. అరాచకాల వైసీపీని భూస్థాపితం చేసేందుకు కలసి నడుద్దాం అని కూటమి కట్టి నడిపించిన నాయకుడు. హెలీప్యాడ్ తవ్వేస్తే ఆయన రారు అనుకున్నారు. మీరు తవ్వింది హెలీప్యాడ్ కాదు మీ గొయ్యి అని ఇక్కడికి వచ్చిన జనాన్ని చూస్తే తెలుస్తుంది" అన్నారు.

## శ్రీ పవన్ కళ్యాణ్ పిఠాపురం ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటారు

* విజయ జనార్ధన స్వామి జాతర ఘనంగా నిర్వహిస్తాం
* మధ్య తరగతి కుటుంబాల బాధలు మాకు తెలుసు
* జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు




శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి ఆ సమస్య పరిష్కారం చేసి, ఎవరు ఇబ్బంది పడుతుంటే వారిని ఆదుకునే శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున భరోసాగా అందజేసిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని అన్నారు. యూ కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ వర్మ గారి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగిన సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని నాన్ లోకల్ అని దుష్ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రతీ ప్రాంతం నాది అని భావించి సేవ చేసే పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గంను నా కుటుంబం అని భావించి సేవ చేస్తారని వెల్లడించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం శాసనసభ్యులుగా గెలిచిన వెంటనే యూ కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో విజయ జనార్ధన స్వామి దేవాలయం జాతర వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. స్వతహాగా మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన తమకు మధ్య తరగతి కుటుంబాల బాధలు తెలుసునని మధ్య తరగతి కుటుంబాలకు ప్రయోజనకరమైన విధానాలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పని చేస్తారని అన్నారు. బీజేపీ పిఠాపురం నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ శ్రీ బుర్రా వరుణ్ కృష్ణంరాజ్, జనసేన నాయకులు శ్రీ మహేందర్ రెడ్డి, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, స్థానిక నాయకులు శ్రీ తెలగంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీ సూర్య, తెలుగుదేశం నేతలు శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ సత్యానందరెడ్డి, శ్రీ బాబీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ.ఎం.రత్నం



శతఘ్ని న్యూస్: జనసేన ఎన్నికల ప్రచారం పర్యవేక్షణకు ప్రముఖ నిర్మాత శ్రీ ఎ.ఎం.రత్నం గారిని ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. తిరుపతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిందిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. అదే విధంగా శ్రీమతి కోట వినుతని తిరుపతి ఎన్నికల సమన్వయకర్తగా నియమించారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024







# భద్రత, అభివృద్ధి కావాలంటే కూటమి ప్రభుత్వం రావాలి




* వైసీపీకి ఓటమి భయం... అందుకే మనపై దాడులు
* ఓడిపోయేవాడే దాడులు చేస్తాడు... గెలిచేవాడికి అవసరం లేదు
* మూడు కబ్జాలు, ఆరు సెటిల్మెంట్లుగా వైసీపీ పాలన
* ప్రభుత్వ ఆస్తులనే వదలని జగన్ ... మన ఆస్తులు వదులుతాడా..?
* జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను రద్దు చేస్తాం
* మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ. 20 వేలు ఆర్థికసాయం
* 217 జీవో రద్దు చేస్తాం
* తుని నియోజకవర్గ వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోతారని తెలిసే కూటమి ఎంపీ అభ్యర్థులైన శ్రీ సీఎం రమేష్, శ్రీ బాలశౌరిపై దాడులకు పాల్పడింద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. వైసీపీ మనపై దాడులు చేస్తోంది అంటే ... మనం ఎన్నికల్లో గెలవబోతున్నామని అర్థం.. ఓడిపోయేవాడే దాడులు చేస్తాడని, గెలిచేవాడికి ఆ అవసరం లేదని అన్నారు. ఎంత మెజార్టీతో గెలుస్తున్నామో ఇప్పుడు చెప్పలేను కానీ కూటమి ప్రభుత్వం రావడం పక్కా అని అన్నారు. ఆదివారం తుని నియోజకవర్గంలో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దాడులు, దోపిడీలు పెరిగిపోయాయి. ఏదైనా మాట్లాడితే బూతులు తిడుతున్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ పాలన మూడు కబ్జాలు, ఆరు సెటిల్మెంట్లుగా సాగింది. ఇలాంటి అరాచకపాలనకు చరమగీతం పాడాలనే 2021లోనే వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని చెప్పాను. ఇటువంటి దుర్మార్గ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలంటే మనమంతా కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఏకమవ్వాలి. భద్రత, అభివృద్ధి గల సమాజం కావాలంటే కూటమిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి.

*** తోడబుట్టిన చెల్లికే ఆస్తి ఇవ్వలేదు... మన ఆస్తులను వదులుతాడా..?**

వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైంది. అది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్. దీనికి సంబంధించి జీవో ఇవ్వలేదు, అభిప్రాయసేకరణ మాత్రమే జరుగుతుందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. అదంతా అబద్ధం. యాక్ట్ కు సంబంధించిన జీవో విడుదల అయ్యింది. విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పు తీసుకొచ్చాడు. తోడబుట్టిన చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంటి నుంచి గెంటేశాడు. కన్న తల్లికి మర్యాద ఇవ్వని వ్యక్తి జగన్. 30 వేల మంది ఆడబిడ్డలు రాష్ట్రం నుంచి అదృశ్యమైపోతే ఒక్క ముక్క మాట్లాడలేదు. ప్రభుత్వ ఆస్తులనే దర్జాగా తాకట్టుపెట్టిన అలాంటి వ్యక్తి చేతిలో మన ఆస్తులు పెడితే గాల్లో దీపం పెట్టినట్లే. వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాను... మీ వరకు రాలేదని మీరు ఈ రోజు మౌనంగా ఉంటే ఏదో ఒక రోజు మీ వరకు వస్తుంది. మీ ఆస్తులను కూడా దోచేస్తాడు.

*** చెరువులను లోయలుగా మార్చిన ఘనత ఆయనదే**

తుని నియోజకవర్గంలో దాదాపు వందకు పైగా చెరువులు ఉన్నాయి. మట్టి అక్రమ తవ్వకాల కోసం చెరువులను తవ్వి తవ్వి పెద్ద లోయలుగా మార్చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్ అండ్ బీ మంత్రిగా చేశారు. రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా గుంతలే. తాండవ నది ఇసుకను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఆర్థర్ పేట నుంచి పెరుమాళ్ళపురం వరకు ఇసుక ర్యాంపుల్లో ఇష్టానుసారం తవ్వకాలు జరుపుతున్నారు. దశాబ్ద కాలంపాటు తవ్వాల్సిన ఇసుకను ఐదేళ్లలో తవ్వేశారు. ఒక వైపు కోర్టు తవ్వకాలు నిలిపివేయాలని హెచ్చరించినా... మంత్రి అనుచరులు మాత్రం అక్రమ ఇసుక దందా ఆపడం లేదు. సముద్ర ఇసుక, తాండవ నది ఇసుకను గోదావరి ఇసుక అని చెప్పి ఎక్కువ రేటుకు అమ్మేస్తున్నారు. తాండవ నది ఇసుకను దోచుకొని కోట్లు సంపాదించారు కానీ ... ఏళ్ల తరబడి ప్రతిపాదనలకే పరిమితమైన రక్షణ గోడ నిర్మించలేకపోయారు. వాళ్ల అక్రమ దందాల గురించి మాట్లాడుతున్నాడనే తునిలో ఒక విలేఖరిని చంపేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రతికా స్వేచ్ఛకు విఘాతం కలగకుండా అండగా ఉంటాం.

*** వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయం**

దివీస్ ఫార్మా వల్ల ప్రతి రోజు లక్షల లీటర్ల విషపూరిత రసాయన వ్యర్థ జలాలు సముద్రంలో కలుస్తాయనీ, దీనివల్ల అక్కడ మత్స్య సంపద పూర్తిగా అంతరించి స్థానిక మత్స్యకార గ్రామాలు అన్నీ ఉపాధి కోల్పోతున్నాయి. వైసీపీ అధికారంలోకి రాగానే దివీస్ ను బంగాళాఖాతంలో కలిపేస్తానని జగన్ హామీ ఇచ్చారు. ఇప్పుడు మాట మార్చి కంపెనీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రసాయన వ్యర్థాలు శుద్ధి చేశాకే సముద్రంలో కలిపేలా చర్యలు తీసుకుంటాం. అలాగే మత్స్యకారుల పొట్ట కొట్టే జీవో నెంబర్ 217ను రద్దు చేస్తాం. వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తాం. లంచాలకు తావులేకుండా హేచరీస్ కు అనుమతులు ఇస్తాం.

*** లోకల్ ట్రైన్ సదుపాయం కల్పిస్తాం**

తూర్పుకనుమల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తలుపులమ్మ లోవ దేవస్థానంకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా ఆదివారాలు ఎక్కువగా భక్తులు వస్తారు. వేలాదిగా తరలి వస్తున్న భక్తుల నుంచి ఆలయానికి కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతున్నా ఆలయ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. పాలకులు, అధికారులు మారుతున్నా లోవలో అభివృద్ధి పనుల తీరు మారడం లేదు. వ్యయ ప్రయాసలకోర్చి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేవు. దర్శనం అనంతరం ఇక్కడే చెట్ల కింద వంటలు చేసుకొని భోజనాలు చేసి వెళ్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంటలు చేసుకునేలా షెడ్లు, వసతులు కల్పిస్తాం. స్థానిక మహిళలే వంట సామాగ్రి సప్లయ్ చేసేలా చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య లేమి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మార్కెట్ యార్డు కంపుకొడుతుంది. తాగునీటి సమస్యలు గత పది ఏళ్లుగా వెంటాడుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం రాగానే మార్కెట్ యార్డులో తాగునీరు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తాం. తుని నుంచి విశాఖకు లోకల్ ట్రైన్ కావాలని డిమాండ్ ఉంది. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్రంతో మాట్లాడి డిమాండ్ నెరవేరుస్తాం. తాండవ, పంపా నది రిజర్వాయర్లు ఆధునికీకరణ చేయకపోవడంతో ఆయకట్టు శివారు భూముల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరంతో పాటు చిన్న చిన్న రిజర్వాయర్ల మరమ్మతులు చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తాం. రైతు కన్నీరు తుడుస్తాం.



*** ఉద్యమానికి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తాను**

ఒకప్పుడు తుని అంటే ఎవరికైనా అద్భుతమైన తూర్పు కనుములు, తలుపులమ్మ లోవ దేవాలయం గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు రైలు దుర్ఘటన గుర్తుకు వస్తోంది. దానిని చెరిపేయాలనే పోరాట యాత్ర సమయంలో విజయవాడ నుంచి తుని వరకు రైలులో ప్రయాణం చేశాను. ఏ ఉద్యమం అయినా త్రికరణ శుద్ధిగా జరగాలి. లేకుంటే అమాయకులు బలైపోతారు. రెండు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం జరిగింది. ఇన్నాళ్లకు ఎస్సీల వర్గీకరణకు ప్రధాన మంత్రి మద్దతు కూడగట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం అందరూ కలిసి పోరాడి సాధించుకున్నారు. వీళ్లంతా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగారు. నా వెనుక ఇంతమంది యువత ఉన్నా ఏనాడు వారిని రెచ్చగొట్టలేదు. వారిని వాడుకొని నా భవిష్యత్తును నిర్మించుకోలేదు. ఉద్యమానికి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తాను. త్రికరణ శుద్ధి గా చేయగలమా..? లేదా అన్నది ఆలోచించాలి. ఉద్యమం పక్కదారి పడితే అమాయకులైన యువత బలైపోతారు" అన్నారు.



*** శ్రీ ముద్రగడ గౌరవం తగ్గించను**


మాజీ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం గారి అమ్మాయి శ్రీమతి క్రాంతి, ఆయన అల్లుడు శ్రీ చందు గారు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడానికి వస్తే శ్రీ పవన్ కళ్యాణ్ గారు సున్నితంగా తిరస్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "నేను కులాల ఐక్యత కోరుకునే వ్యక్తిని, సమాజంలో మనుషులు అందరూ కలిసి ఉండాలని కోరుకునేవాడిని. అలాంటిది నేను తండ్రి బిడ్డలను వేరు చేస్తానా..? ముద్రగడ గారు పెద్దాయన... పది మాటలు అంటారు. మనం భరించాలి. మీ మెడలో ఈ రోజు కండువా వేస్తే ఆయన గౌరవాన్ని తగ్గించినట్లు అవుతుంది. ఎన్నికల కోసం తండ్రి బిడ్డలను వేరు చేసి వాడుకున్నట్లు ఉంటుంది. మనలో మనకి ఎన్ని అభిప్రాయభేదాలు అయినా ఉండొచ్చు. మనందరం కలిసే ప్రయాణం చేయాలి. సగటు రాజకీయ నాయకుడిగా కాకుండా మీ ఇంట్లో ఒకడిగా చెబుతున్నాను. మీకు గౌరవం ఇచ్చే బాధ్యత నాది. పద్మనాభం గారిని ఒప్పించే మిమ్మల్ని పార్టీలో చేర్చుకుంటాను" అన్నారు. తుని నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీమతి యనమల దివ్య, పాయకరావు పేట నుంచి శ్రీమతి వంగలపూడి అనిత, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ లు పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

సోమవారం, 06 మే 2024


## ఆరణికే పట్టం కడతామంటున్న తిరుపతి వాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతి: తిరుపతిలో గత కొద్ది రోజులుగా జనసేన పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు. గతంలో ప్రజారాజ్యం పార్టీకి పనిచేసిన కీలక నేతలు, మెగా అభిమానులు, వైసిపి కార్పొరేటర్లు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున జనసేనలో చేరుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం రాష్ట్రంతో పాటు తిరుపతి నియోజకవర్గంలో కూడా.. ప్రభుత్వం మారాలని, రాష్ట్రం , అభివృద్ధి కి, ఉపాధి కి, రాజధాని కి నోచుకోకపోవడం ఒకటైతే.. గతంలో చిత్తూరు జిల్లా ప్రజారాజ్యం పార్టీ జిల్లా అధ్యక్షునిగా ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు వ్యవహరించి ఉండడం మరొకటి. ఈ చేరికలను గమనిస్తున్న, జగన్ మోహన్ రెడ్డి, భమన కరుణాకర్ రెడ్డి పరిపాలనతో విసుకు చెందిన స్థానిక ప్రజలు ఈసారి కచ్చితంగా "ఆరణికే" పట్టం కడతామని, కొద్దిరోజులుగా ఏ ప్రచారంలో చూసిన ఎన్డీఏ కూటమి శ్రేణులకు ఎదురొచ్చి మరి హామీ ఇవ్వడం చూస్తుంటే జనసేన విజయం తథ్యమని అర్థమవుతుంది. ప్రతి ఇంటికి మంచి చేశామని, దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని, అందుకే వై నాట్ 175 కి 175 అనే ధీమా వ్యక్తం చేస్తున్నప్పుడు, ఎన్డీఏ కూటమిని చూసి ఎందుకు భయపడుతున్నారని, కూటమి అభ్యర్థుల ప్రచారాలను ఎందుకు అడ్డుకుంటున్నారని, నిన్న సృజనా చౌదరిపై దాడి చేయడం ఏంటని, అభివృద్ధి చేసి ఉంటే మీరు ఇంట్లో కూర్చున్న ప్రజలు మీకు ఓట్లు వేస్తారు కదా అని, ఈ దౌర్జన్యాలకు ఎందుకు పాల్పడుతున్నారని టీడిపి, బిజెపి, జనసేన నేతలు ప్రశ్నాస్త్రాలు విసురుతున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారే తప్ప ఎక్కడా అభివృద్ధి జరగలేదని, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈసారి అధికారం కోసం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా మూడు పార్టీలు వాటిని దీటుగా ఎదుర్కొంటాయని, మూడు పార్టీల కార్యకర్తలు కూటమి గెలుపుకు సాయశక్తులా కృషి చేస్తామని తేల్చి చెప్తున్నారు.


## బిసి వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశంలో డా. పసుపులేటి

శతఘ్ని న్యూస్: తిరుపతి: ముస్లిం మైనారిటీ నాయకుల మరియు బిసి వడ్డెర సంఘం నాయకుల ఆత్మీయ సమావేశంలో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, జనసేన అబ్సర్వర్ ఎ యమ్ రత్నం, టీడీపీ తిరుపతి పారమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మోహన్, జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుమారుడు జగన్ వడ్డెర సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మన తిరుపతిలో ప్రతి వర్గం వారు జనసేన గెలుపుకు తొడ్పాటుకు కృషి చేయాలనీ కోరుకుంటున్నాము అని తెలిపారు.



## రాష్ట్ర క్షేమం కోసమే పవన్ కళ్యాణ్ తపన!

శతఘ్ని న్యూస్: కొత్తవలస: రాజకీయాలు, పదవుల కంటే రాష్ట్ర క్షేమం కోసం తపించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని టీడీపీ కొత్తవలస మండల అధ్యక్షుడు గొరపల్లి రాము పేర్కొన్నారు. జనసేన మండలాధ్యక్షుడు గొరపల్లి రవికుమార్ అధ్యక్షతన కొత్తవలస పట్టణంలో ఆదివారం పార్టీ మండల స్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి భారీగా జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కరడుగట్టిన, ఉత్సాహవంతులైన కార్యకర్తలు జనసేన బలమన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. జనసేన మండలాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని జనసైనికులను సంఘటితపరిచి ఒకత్రాటి మీదకు తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అందరం కష్టించి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో జనసేన వేపాడ మండలాధ్యక్షుడు సుంకరి అప్పారావు, కొత్తవలస ఉపాధ్యక్షులు బోగాది దేవా, టీడీపీ నాయకులు బొబ్బిలి అప్పారావు, బంగారి రమేష్, తూరుబిల్లివిజయ్ కుమార్ పలువురు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ 12వ వార్డు అధ్యక్షుడు కిషోర్ ఇంటి పై వైసిపి రౌడీ మూకల దాడి!!

శతఘ్ని న్యూస్: తిరుపతి: స్థానిక వైసీపీ నాయకుడు కొడుకు దాదాపు 20 మంది గంజాయి మత్తులో ఉన్న యువకులతో కలిసి కిషోర్ ఇంట్లోకి దూరి ఇంట్లో ఆడవాళ్ళను దూషిస్తూ, మీరు మీ పార్టీ ప్రచారం ఎలా చేస్తారో చూస్తాం అని మీ అంతు చూస్తాం అని బెదిరిస్తూ ఇంటి బయట గేట్ ను పగలగొట్టి హల్చల్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఇంచార్జి కిరణ్ రాయల్, ఎంఎల్ఏ అభ్యర్థి ఆరని శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి ఇతర నాయకులు వచ్చేలోపు ఆ యువకులు పరారయ్యారు. దీనిపై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చి దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకుని వారి మీద చర్యలు తీసుకోవాలని తెలిపారు.




## పొదలాడ గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం

శతఘ్ని న్యూస్: రాజోలు మండలం, పొదలాడ గ్రామం తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో భాగంగా సుమారు 100 మంది కార్యకర్తలతో ప్రతిరోజు ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో ఉమ్మడి మేనిఫెస్టో గురించి సూపర్ సిక్స్ గురించి మహిళలకు, ఓటర్లు అందరికి కూడా సవివరంగా వివరించి ఉమ్మడి అభ్యర్థులైన రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి శ్రీ దేవ వరప్రసాద్ గారికి గాజు గ్లాస్ గుర్తుపై అలాగే అమలాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ గంటి హరీష్ బాలయోగి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరుగుతుంది. ప్రజలు సూపర్ సిక్స్, బిసి డిక్లరేషన్ అలాగే మేనిఫెస్టో మీద ప్రత్యేకమైన ఆకర్షితులు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడలి సత్యనారాయణ, ఎంపీటీసీ శ్రీ శిరిగినీడి వెంకటేశ్వర గారు, మాజీ ఎంపీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మూర్తి, కాండ్రేగుల కుసుళుడు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజు రాధాకృష్ణ, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పంచదార చిన్న బాబు, సిరిగినీడి బాబ్జి, మానుకొండ ప్రసాద్, లంకె వెంకటనారాయణ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024




# లక్ష్మనేశ్వరం గ్రామంలో జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నరసాపురం నియోజవర్గం లక్ష్మనేశ్వరం గ్రామం, జోనగర్ లో సిర్ర సామ్యూల్ దిగమర్తి అశోక్ బాలం తిమోతి బాలం సుమన్ బాలం దినేష్ గెద్దాడ నాని దిగమర్తి సుధీర్ ఉల్లంపర్తి రవి అయినవుడి శేఖర్ పాకర్ల నవీన్ గొర్ల సురేష్ దిగమర్తి జీవన్ రాజ్ తెన్నేటి నవీన్ బాలం బాబి దిగమర్తి పౌలు ఉల్లంపర్తి నాని మరియు దాదాపుగా 50 మంది టిడిపి బిజెపి పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామంలో కొండ సుర్యనారయణ ఆధ్వర్యంలో యడపల్లి కృష్ణావేణి, యడ్లపల్లి సూర్యనారాయణ, కుంకట పెద్దిరాజు, దేవరపల్లి బాబురావు, దేవరపల్లి పెద్దిరాజు, దేవరపల్లి సింహాద్రి, దేవరపల్లి దుర్గావు, దేవరపల్లి వెంకన్న, దేవరపల్లి నరసింహ స్వామి, దేవరపల్లి నాని, నరసింహరావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి చిన నరసింహారావు, దేవరపల్లి వీరబాబు, దేవరపల్లి సత్తిబాబు, దేవరపల్లి ప్రసాద్, దేవరపల్లి రామకృష్ణ, దేవరపల్లి హనుమంతు, దేవరపల్లి చిన్న వెంకన్న, కుంకట వెంకటేశ్వరరావు, కుంకట దుర్గారావు, చందవాల ముత్యాలరావు, దేవరపల్లి కృష్ణ, దేవరపల్లి రాంబాబు, దేవరపల్లి కిరణ్, దేవరపల్లి బాలు, దేవరపల్లి జలదుర్గ, వెంకటకృష్ణ, దేవరపల్లి భవాని, కటికల సత్యనారాయణ, వర్ధినిడి మంగయ్య నాయుడు, సత్తినేని ప్రసాద్, దేవరపల్లి మధు, కుంకట సుబ్బారావు, కుంకట వెంకన్న బాబు, జక్కం దశరధుడు, జక్కం సర్వేశ్వరరావు, అరవ తాతాజీ, కొండ సుబ్బారాయుడు, మరియు దాదాపుగా 50 కుటుంబాలు టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్.డి.ఏ కూటమి ఉమ్మడి ప్రచారం

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం పట్టణ మున్సిపాలిటీ: కళ్యాణదుర్గం నియోజకవర్గంకు కాబోయే ఎమ్మెల్యే & టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా ఆదివారం కళ్యాణదుర్గం పట్టణ మున్సిపాలిటీలో 10వవార్డు మేడవీధిలో జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ఇంటింటా ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ప్రచారంలో ప్రతి ఇంటికి “బాబు షూరిటీ – పవన్ గ్యారెంటీ” పథకాలు, సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో అంశాలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ ప్రచారంలో జనసేన పార్టీ తరఫున వీరమహిళలు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జనసైనికులు, జనసేన, టిడిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



## చిట్టవరం గ్రామంలో మనకోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: చిట్టవరం గ్రామంలో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు బిజెపి ఇంచార్జి మేకల సతీష్ మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కొవ్వలి యతి రాజారామ్మోహన్ నాయుడు మరియు బొమ్మిడి సునిల్ గారి విశాలక్షి ఈ కార్యక్రమంలో పులపర్తి వెంకటేశ్వరరావు, ఇబ్బా ఆదినారాయణ, పెరుమల్ల స్వామి, ఎంఢ్ర సత్యనారాయణ, బొక్క సత్యనారాయణ, కోపల్లి శీను, కర్ర శ్రీను, పైడికొండల కృష్ణ, గొల్ల శేఖర్, రేవు ప్రభుదాసు, కుదిపూడి పార్థసారథి, గామిడి శ్రవణ్, కోళ్ళ వేణు, చిట్టుగోళ్ళ శ్రీను, విస్సా చిట్టిబాబు, జక్కంపూడి బాబ్జీ, పోలిశెట్టి సత్తిబాబు, పోలిశెట్టి బాబి మరియు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




## 31వ వార్డులో మన కోసం మన నాయకర్


శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 31వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్, మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, కొవ్వలి రామమోహన నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీ కృష్ణ (చిన్న). ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, కలిగినీడి చిదంబరం, పాలూరి బాబ్జీ, బళ్ల వెంకటేశ్వరరావు, విస్సా రాజు, పడవల మోహన్, మేడిచర్ల మధు, సాలాపు అబ్బు, బొలిశెట్టి మణికంఠ, పాలూరి ప్రసాద్, కలిగినీడి కుమార్, కలిగినీడి చిన్ని, గునిశెట్టి సత్యనారాయణ, అడబాల శ్రీనివాస్, చల్లపు పండు, గణేశ్న శ్రీరామ్, రెడ్డిం శ్రీనివాస్, పరిమి రవి, పరిమి సాయి, ఆరేటి సురేష్, హరికృష్ణ, కడియం అనంత, మేడిది శ్రీహరి, చల్లా సుబ్రమణ్యం, పాలూరి శంకర్, మంచాల శ్రీనివాస్, అడబాల చంటి, విస్సా నాగు, భూపతి సేతురాం, చింత స్వామి, పడవల బాబులు, నిప్పులేటి శ్రీను, మేడిది రమేష్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024


## డబల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకుందాం: బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: కూటమి అభ్యర్థులను గెలిపించి కేంద్రంలోని రాష్ట్రంలోని సమర్ధంతంగా పనిచేసే డబల్ ఇంజిన్ సర్కార్ని తెచ్చుకోవడం ద్వారా అభివృద్ధి, సంక్షేమం సాధిద్దామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణయ్య పాలెం జగన్నాధపురం గ్రామాల్లో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని విచ్చిన్నం చేసి ప్రజలను ఏమార్చి విధ్వంసకర పాలన చేశాడని ఆ పాలన రూపుమాపాలంటే కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మకు కమలం గుర్తుకు ఓటేయడం ద్వారా, తాడేపల్లిగూడెం నియోజవర్గంలో తనకు గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్యపాలెం జగన్నాధపురం గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత స్వచ్ఛందంగా వచ్చి తమ అభిమాని నాయకుల ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నేజర్ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోటి తాతాజీలు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## రాష్ట్రంలో దొంగలను తరిమికొడదాం: బొలిశెట్టి శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: రాష్ట్రంలో దొంగలు పడే ఐదేళ్లుగా ప్రజలను, రాష్ట్రంలో సంపదను దోచుకుంటున్నారని వారిని తరిమి కొట్టాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 32, 9, 8 వార్డుల్లో కూటమి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో ప్రజలను, రాష్ట్రంలోని గనులన్నింటిని దోచేస్తుంటే నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణ అడుగడుగునా దోచేసి ప్రజలను హింసించారన్నారు. అయినా ప్రజలను ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ వచ్చేది కూటమి ప్రభుత్వమేనని తాము ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని రాక్షస పాలన తరిమికొట్టేందుకు అంతా బయటికి రావాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో తనకు ఐదో నెంబర్ గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మకు కమలం గుర్తుపై ఓటు వేసి వైసిపి పాలనకు చర్మ గీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## రమిరెడ్డిగారి పల్లెల్లో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం

శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గంలో రమిరెడ్డిగారి పల్లెల్లో ఎన్.డి.ఏ కూటమి గెలవాలని రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అబ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ కమలం పువ్వు పై ఓటు వేయాలని మదనపల్లెలో షాజహాన్ బాషా తెలుగుదేశం ఉమ్మడి అబ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మదనపల్లె నియోజకవర్గ జనసేన ఇంచార్జి గాంగారపు రామాదాసు చౌదరి మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, బీజేపీ కుమార్, బీజేపీ బొజ్జప్ప, బీజేపీ రమణ రెడ్డి, జంగాల పల్లె శేఖర్, గండి కోట లోకేష్, జంగాల శివరాం, చిత్తూరు జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి జెనసేన పార్టీ రాజన్న, మధు, ఈశ్వర్, ఇంటి ఇంటికి ప్రచారంలో భాగంగా పాల్గొన్నారు.



## అనంతపురం అర్బన్ లో ఎన్.డి.ఏ కూటమి ప్రచారం

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కమలానగర్, వెంకట్ రెడ్డి కొట్టాలు, డీ.సీ. ఎంఎస్ రోడ్డు నందు ఆదివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా జనసేన – టిడిపి– బిజెపి కూటమి ఉమ్మడి అనంతపురం అర్బన్ నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారిని మరియు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మరియు అంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లతో కలిసి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన సమన్వయ కమిటి సమావేశం



శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో ఉమ్మడి నియోజకవర్గ అభ్యర్థి షాజహాన్ బాషా మరియు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం బీజేపీ, టీడీపీ, జనసేన అధిష్టానం ఏర్పాటు చేసిన 12 కమిటీ సభ్యులు అయిన ఎక్స్ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఎక్స్ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జనసేన ఇంచార్జి గాంగారపు రాందాస్ చౌదరి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడి గారి తనయుడు నికేలేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్ది రాజు, సురేష్ బీజేపీ ఎల్లం పల్లి ప్రశాంత్, ఆనంద్, జనసేన సమన్వయ కమిటి 12 మంది సభ్యులతో సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## సర్వేపల్లి గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: ఆళ్లగడ్డ: ఉయ్యాలవాడ మండలం, సర్వేపల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యేల అభ్యర్థి భూమా అఖిలప్రియతో పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రామ పుల్లారెడ్డి ఇరిగల రామచంద్ర రెడ్డి, ఇరిగల విశ్వనాథరెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, మిద్దె రాం పుల్లయ్యతో పాటు జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024






## జనసేనానికి మద్దతుగా పాలవలస యశస్వి ప్రచారం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలవాలని శనివారం పిఠాపురంలో ప్రచారం చేసి గాజు గ్లాస్ గుర్తుకే ఓటు వేయాలని, పవన్ కళ్యాణ్ గారిని గెలిపించాలని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలియజేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి గెలిపే నా లక్ష్యం కూటమితోనే అభివృద్ధి: శ్రీరామ్ నరసింహనాయుడు



శతఘ్ని న్యూస్: పాలకొండ: కూటమి నాయకులపై నమ్మకంతోనే వైసీపీ పార్టీని వీడుతున్నట్లు బిటివాడ సర్పంచ్ అన్నారు. ఆదివారం కూటమి నాయకులు పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట రావు, ఉమ్మడి పార్టీల పాలకొండ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు గారి సమక్షంలో బిటివాడ సర్పంచ్ తన అనుచరగణంతో వైసీపీకి గుడ్ బై చెప్పి జనసేన పార్టీలో చేరారు. కూటమి గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతోనే.. చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేనా అప్పలనాయుడు అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల నాయకులు మిడతాన ప్రసాద్, జనసేన పార్టీ వీరగొట్టం మండలం నాయకులు గర్భాపు నరేంద్ర, వీరగొట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, మాజీ జెడ్పిటిసి గేదెల రమేష్ నాయుడు, స్థానిక నాయకులు సతివాడ వెంకటరమణ, లింగాలు చంటి మరియు ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ చేరిన శ్రీరామ్ నరసింహమూర్తి నాయుడు



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: వీరఘట్టం మండలం బిటివాడ గ్రామ వైసీపి సర్పంచ్ శ్రీరామ్ నరసింహమూర్తి నాయుడు మాస్టర్, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు కూటమి బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ సమక్షంలో వైస్సార్సీపీ ప్రెసిడెంట్ శ్రీరామ్ నరసింహమూర్తి జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకొండ అసెంబ్లీ కూటమి ఉమ్మడి జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ, ఉమ్మడి పార్టీల గ్రామ నాయుకులు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బాధ్యతను చాటుకున్న ఉమ్మడివరం జనసైనికులు



శతఘ్ని న్యూస్:రంపచోడవరం: వి.ఆర్.పురం మండలంలో అన్నవరం గ్రామం వాగు వద్ద కూలిపోయిన బ్రిడ్జి పక్కన నుండి చిన్న వంతెన కట్టిన విషయం అందరికీ తెలిసిందే.. ఆ మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది ఇటీవల కాలంలో చాలా ప్రమాదాలు జరిగాయి. ప్రభుత్వ అధికారులకు విషయం తెలిసినా పట్టించుకోని పరిస్థితి, వాహనాల డ్రైవర్లు ఆదమరిస్తే భారీ ప్రమాదాలు జరుగుతాయని గమనించిన ఉమ్మడివరం జనసైనికులు నూపా దినేష్, పాయం రమేష్, సోడే పోసిబాబు ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా ఆ ప్రాంతంలో ప్రమాద స్థలం అని హెచ్చరిక కోన్ లు మరియు రెడ్ రిబ్బన్ లు అమర్చి జనం కోసమే జనసేన అనే పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా తమ బాధ్యతను చాటారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ నాయకులు మరియు మండల వాసులు వారిని అభినందించారు.

## ఎన్.డి.ఏ కూటమికి మద్దతుగా లూటుకుర్రు ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పి గన్నవరం నియోజకవర్గం: మామిడి కుదురు మండలం, లూటుకుర్రు గ్రామంలో పి గన్నవరం నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గారు అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ గారికి తమ అమూల్యమైన ఓట్లను గాజు గ్లాసు మరియు సైకిల్ ఉచ్చులపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం లూటుకుర్రు ఎన్నికల ప్రచారంలో గ్రామ సర్పంచ్, పి. గన్నవరం నియోజకవర్గ సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సభను విజయవంతం చేయండి – ఎన్డీఏ కూటమి పిలుపు



శతఘ్ని న్యూస్: తిరుపతి: జనసేన – టిడిపి అధినేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు మే 7న తిరుపతికి విచ్చేయనున్నారు. తిరుపతిలో వారు ప్రచారం నిర్వహించి భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఆదివారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి, ఈ భారీ బహిరంగ సభను మూడు పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు.. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మూడు పార్టీల ముఖ్య నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు జీవనోపాధి కరువు!

శతఘ్ని న్యూస్: నెల్లూరు: తీరప్రాంతాల్లోని మత్స్యకారులకు జీవనోపాధి కరువై పోతున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిల్లకూరు మండలంలోని గుమ్మల్లదిబ్బ గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరచి గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేని వైసీపీని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. పవర్ ప్లాంట్స్ వల్ల నీరు కలుషితమై మత్స సంపద కనుమరుగవుతున్న పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో తిరుపతి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా వరప్రసాద్ రావు గారికి కమలం గుర్తుపై, ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్కు సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మనోజ్, కార్తీక్, మహేష్, రాములు, సుధీర్, సాయి, వసంత్, అక్బర్, హర్షిత్, బీజేపీ నాయకులు పోలయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024







## రేపూరు గ్రామంలో జనసేన పార్టీలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ: కరప మండలం, నడకుదురు గ్రామం జనసేన పార్టీ నాయకులు భాస్కర్ తమ్మయ్య, గొల్లపల్లి చంద్ర శేఖర్, తలాటం శ్రీనుల అధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకులు వసంత శివ శంకర్ మరియు వసంత విక్కీ నాయకత్వంలో 30 మంది వైసీపీకి రాజీనామాలు చేసి ఆదివారం కాకినాడ రూరల్ మండలం, రేపూరు గ్రామం నందు రోడ్ షో నిర్వహిస్తున్న కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి & బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు. వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఎన్.డి.ఏ కూటమి గెలుపు కోసం జనసేన ప్రచారం



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: అమలాపురం పట్టణంలో తెలుగు దేశం, జనసేన ఉమ్మడి ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు నాయకత్వంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో 4,7 వార్డుల్లో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి తెలుగు దేశం అభ్యర్థులు పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల అనందరావు రావులకు "సైకిల్ "గుర్తుకు ఓటు వేయాలి అని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కోరారు. ఈ ఎన్నికలప్రచారంలో జనసేన కౌన్సిలర్లు యేడిద శ్రీను, గొలకోటి విజయలక్ష్మి, గండి దేవిహారిక, పడాల శ్రీదేవి, తిక్కా సత్య లక్ష్మి, జనసేన చిందాడగరువు ఎమ్ పి టి సి మోటూరి కనకదుర్గ, తెలుగు దేశం నాయకులు వలవల శివరావు, నల్లా మల్లి బాబు, రవణంశుభాకర్, మాకిరెడ్డి పూర్ణిమ తదితరుల పాల్గొన్నారు.

## ఆరని శ్రీనివాసులుని కలిసిన మదనపల్లె జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లె జనసేన నాయకులు జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి దారం అనిత, జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్, మహిళ నాయకులు మల్లికా, మదనపల్లె జనసేన నాయకులు అశ్వత్ రాయల్, కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర, ధరణి, తొక్కోల శివ, వెంకటేష్, శేఖర్ తదితరులు.

## ఎన్.డి.ఏ కూటమికి మద్దతుగా చిల్లపల్లి ప్రచారం



శతఘ్ని న్యూస్: మంగళగిరి: టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ గెలుపును కాంక్షిస్తూ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం, పెనుమాక గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## బొబ్బిలి అభివృద్ధి కోసం ఎన్.డి.ఏ కూటమిని గెలిపించండి!!

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం ఎన్.డి.ఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన మరియు ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు గెలుపు కోసం, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఐ.టి.ఐ కాలనీ సంపత్ వినాయక గుడిలో ఆశీర్వాదం తీసుకొని సైకిల్ గుర్తును ప్రజల్లోకి మరింత ఎక్కువగా తీసుకోని వెళ్లేలా ఐ.టి.ఐ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలోని అన్ని వీధుల్లో సైకిళ్ళతో పర్యటన చేసారు. మన బొబ్బిలి అభివృద్ధి కోసం, సైకిల్ గుర్తుకు ఓటేయండి అంటూ ప్రజలను అభ్యర్ధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, దిబ్బ కళ్యాణ్, తెలుగుదేశం నాయకులు బొద్దాన అప్పారావు, చంద్రశేఖర్, తెర్లి రామ్మోహన్, మహేష్, కాగాన సునీల్, తదితర జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, జనసైనికులు మరియు మహిళా నాయకత్వం కూడా పాల్గొనడం జరిగింది.



## గాజుల శంకరరావును పరామర్శించిన బుద్ధప్రసాద్



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ: ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి గాజుల శంకరరావును మాజీ ఉపసభాపతి, ఎన్డీయే కూటమి అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను శంకరరావుని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తిగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని, అవనిగడ్డ నియోజకవర్గంలో గాజు గ్లాసు గుర్తుపై ప్రతి ఒక్కరితో ఓటు వేయించి, జనసేన పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని గాజుల శంకరరావు తెలిపారు. బుద్ధప్రసాద్ ని దుశ్శాలువాతో సత్కరించారు. బుద్ధప్రసాద్ తో పాటుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు మండలి రాజేష్, అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, గుడివాక శివరావు, తుంగల రాజా, తుంగల వేణు, మాదివాడ రత్నారావు, కమ్మిలి సాయి భార్గవ, మాదివాడ కుటుంబరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కు మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం



శతఘ్ని న్యూస్: పిఠాపురం: పవన్ కళ్యాణ్ అత్యత్భుతమైన విజయం కోసం ప్రచారంలో భాగంగా పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ సతీష్ ఆధ్వర్యంలో, గ్రౌండ్ లెవెల్ ప్రోగ్రామర్ కేశవ పల్లుణ హైదరబాద్ నుండి పిఠాపురం వచ్చి డోర్ టు డోర్ జనసేన పార్టీ విది విధానాలు, అధ్యక్షుడి ఆలోచన విదానాన్ని తెలియజేస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 500 పైగా జనసైనికులు, వీరమహిళలు పాల్గొనడం గర్వనీయాంశం.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 మే 2024






## దివాన్ చెరువు గ్రామంలో వైఎస్ఆర్సిపి కి షాక్ ఇచ్చిన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి చెందిన పలువురు నేతలు యర్రంశెట్టి శ్రీను ఆధ్వర్యంలో బుంగ స్టాలిన్, అబ్బిరెడ్డి నాగేశ్వరావు, జంగిలి సూర్యనారాయణ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి, రాజానగరం నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో కోరుకొండ మండల జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

Janasena Candidates Constituencies, Names and EVM Serial Numbers:

- పిఠాపురం - కొణిదెల పవన్ కళ్యాణ్ - 4
- రాజోలు - దేవ వర ప్రసాద్ - 4
- రాజానగరం - బత్తుల బలరామ కృష్ణ - 5
- పి గన్నవరం - గిడ్డి సత్యనారాయణ - 5
- కాకినాడ రూరల్ - పంతం నానాజీ - 6
- నిడదవోలు - కందుల దుర్గేష్ - 7
- తాడేపల్లిగూడెం - బొలిశెట్టి శ్రీనివాస్ - 5
- భీమవరం - పులపర్తి రామాంజనేయులు - 10
- నరసాపురం - బొమ్మిడి నాయకర్ - 9
- ఉంగుటూరు - పత్సమట్ల ధర్మరాజు - 4
- పోలవరం - చిర్రి బాలరాజు - 5
- యలమంచిలి - సుందరపు విజయ్ కుమార్ - 8
- అనకాపల్లి - కొణతాల రామకృష్ణ - 7
- పెందుర్తి - పంచకర్ల రమేష్ బాబు - 7
- విశాఖపట్నం సౌత్ - వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ - 9
- నెల్లిమర్ల - లోకం నాగ మాధవి - 10
- పాలకొండ - నిమ్మక జయకృష్ణ - 5
- తెనాలి - నాదెండ్ల మనోహర్ - 7
- అవనిగడ్డ - మండలి బుద్ధ ప్రసాద్ - 6
- తిరుపతి - అరణి శ్రీనివాసులు - 3
- రైల్వే కోడూరు - అరవ శ్రీధర్ - 4







